# రాకుంతమాషా

రోజులాగే నేను, మా రామం, తమ్ముళ్ళు ప్రక్కింటి సుబ్బారావు షికారు బయలు దేరాం. మా రామం ఎటువంటివాడో ముందు మీకే తెలుస్తుంది. అల్లా అల్లా తిరిగివస్తుంటే మధ్యలో చౌదరిగారి చెరకుతోట కన్పించింది. చెరుకుగడలు బాగా ఏపుగా పెరిగి చాలలావుగా వున్నాయి. వాటిని చూడ్డంతోటే మాఅందరికీ తినాలని బుద్ధిపుట్టింది. కాని ఎట్లా? మావూరి ఆచౌదరిగారు ఎవర్నీ కన్నెత్తి అప్రక్క చూడనియ్యడు. అటువంటి చౌదరిగారి చేలోనుండి మాకు చెరుకు కర్రలు ఎలావస్తయ్? ఆ చేలోనే గట్టు ప్రక్కను చౌదరిగారి చెరుకుగానుగ కూడ

"యలమాటి"

వుంది. చెరకుగడలు సంపాదించుట మావల్ల కాదు. మేమందరం మారామంగాడిని ఎలాగైనా చెరకుగడలు సంపాదించిపెట్టమని బ్రతిమాలాము. ఆఖరికి ఎలాగైతే నేమి "సరే" అన్నాడు.

అందరము కలిసి తోటగట్టునబడి నడుస్తున్నాము. మేమింకా నాలుగడుగులు వేయక ముందే చౌదరిగారికేక కర్ణకఠోరంగా వినిపించింది.

"ఓయ్! ఎవరావచ్చేది! ఆగండి" అని.

"మేము! మేము!" అని అరిచాడు మా రామం.

"ఎవరు? మీరు? రావడానికి వీలు లేదు. ఆగండి!" అంటూ పరుగునవచ్చాడు చౌదరి. వచ్చి "ఎవరయ్యా! మీరు. మీకేం పని. చెప్పండి" అని గద్దించాడు.


## మీ ఉద్యోగమేమి?

వ్యాపారియా, గ్రామసామానులు తయారు చేయు వారా...ఎలెక్ట్రిషియనా., మెకానిక్కా...హాబీయిస్టా?

అయితే మీ కత్యవసరమైనది 'ఉల్ఫుకబ్బు'—దృఢమైన, శక్తివంతమైన, ఇంతకు ముందు ఎన్నడు లభించని మీ శక్తికి తగిన ఖరీదులో దొరకుతున్నది. ఎలెక్ట్రిక్ డ్రిల్లు.

'ఉల్ఫుకబ్బు' డ్రిల్లుతో ప్రారంభించి మీ కర్మాగారమును ఇతర విద్యుచ్ఛక్తితో పనిచేయు పనిముట్లతో నింపుడు.

'ఉల్ఫుకబ్బు.' డ్రిల్లింగ్, పాలిషింగ్, సాయింగ్, మరియు చేతి పనిముట్లతో చేయుట వలన కలుగు అలసట, ఇబ్బందుల లేక చేయుచున్నది. అది బహు వ్యాపకమైనది, తేలికైనది మరియు ఉపయోగించుటకు సులభమైనది. మీరు తక్కువ శ్రమతో ఎక్కువ ఫలము పొంద గలరు.

Wolf ELECTRIC TOOLS





Wolf Cub

రాలీస్ ఇండియా లిమిటెడ్.

320, లింగిచెట్టి స్ట్రీట్, మదరాసు. బొంబాయి • కలకత్తా • ఢిల్లీ.

## నేషనల్ ఇంజనీరింగ్ కంపెనీ (మద్రాసు) ప్రైవేట్ లి॥

**379, నేతాజీ రోడ్, మద్రాసు-1.**

మెసర్సు : స్ట్రోజెక్స్‌పోర్ట్, జకోస్లవేకియా వారికి

దక్షిణ ఇండియా కంతటికి సోల్ ఏజెంట్లు

**స్కోడా ఇంజనులు**

పారిశ్రామిక, వ్యవసాయిక, నౌకా సర్వీసులకు

2,000 H. P. వరకు

**జనరేటర్లు**

స్టేషనరీ మరియు పోర్టబుల్

1250 KVA వరకు

ప్రతిజిల్లా ఏజన్సీ దరఖాస్తులు కోరడమైనది.



**మనోహరమైన కేశములకు సులభమైన కట్టుకు**

**టాటావారి**

సుగంధిత కొబ్బరి తలనూనె

మరియు షాంపూ



**ది టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్.**


"ఆ! ఆ! మేమేనండి చౌదరిగారూ. ఆ! మరేంలేదు" అంటూ అందుకున్నాడు మా వాడు. "మీ ఎద్దుకి మీదిపళ్లు ఉన్నయ్యా?" అన్నాడు

"అబ్బాయిలూ! మీ కేమన్నా మతి పోయిందా? ఎద్దులకు ఆవులకువలె దవడమీద పళ్లుఉండవని మీకు తెలియదూ?" అన్నాడు చౌదరిగారు.

"అదేమిటండీ! చౌదరిగారూ! మా ఎద్దుకి మీదిపళ్లువుంటే. మీ ఎద్దుకు నేను మీదిపళ్లు చూపెడతానుపదండి" అన్నాడు మా రామం.

"నీకేంపిచ్చెక్కిందా? నడు, నడు అవతలకు"

"అదికాదండీ చౌదరిగారు! మీ ఎద్దుకు మీదిపళ్లు చూపెడతాను. చూపిస్తే మాకు చెరుకుగడలిస్తారా?"

"అలాగే! కాని ఇటు చూడు. చూపించక పోతే నీవీపు చితకగొడ్తా ఏం? సరేనా?"

"ఓ! అలాగే! మరైతే ఎవరినైన మధ్యవర్తిగా పిలవండి."

"సరే! మా పాలేరు ఉన్నాడు. రండి" అంటూ చౌదరిగారు గవద్దకు దారి తీశాడు. మేమందరమూ వాని వెనకాలే వెళ్తున్నాము. కాని మా అందరి గుండెలు దడదడ కొట్టుకుంటున్నాయ్. "ఈ రామంగాడు ఎద్దుకు మీది పళ్ళు ఎలా చూపగలడు ఇది అసంభవం. దేవుడే దానికి పళ్ళు ఇవ్వలేదు. వీడెలా చూపించగలడు? ఎలాగా దెబ్బలు తప్పవురా" అనుకుంటున్నాము మాలో మేము.

అంతలో చౌదరిగారు ఒక ఎద్దుని తీసుకొనివచ్చి మాముందు నిలిపారు. మేం ఎగాదిగా చూస్తున్నాము.

"చూపవయ్యా! చూపు. చూస్తావేం" అన్నాడు చౌదరి.

"అలాగేనండి! అందరూ బాగా చూడండి" అంటూ మా రామం ఎద్దు ముందరకు వెళ్ళి తన మీది పళ్ళు ఎద్దుకు చూపిస్తూ "ఇహీ! ఇహీ! ఇహీ" అని నవ్వడం మొదలు పెట్టాడు.

"ఏమిటయ్యా! అనవ్వు. ఎద్దుకు మీది పళ్ళు చూపించవే" అన్నాడు చౌదరిగారు.

"ఇదిగో మా ఎద్దుకు మీది పళ్ళు చూపెడుతున్నా!" అంటూ తిరిగి తన మీది పళ్ళు ఎద్దుకు చూపెట్టాడు.

అది చూచి మేమందరం కడుపుబ్బ నవ్వసాగేము. చౌదరిగారు మొదట తన తెలివి తక్కువతనానికి తెల్లబోయి కోపం తెచ్చుకున్నారు. కాని మా రామంగాడి తమాషా చూసి నవ్వేశారు.

ఇంకేం! మాకందరకు కావలసినన్ని చెరుకుగడలు త్రాగినంత చెరుకురసం — తిన్నంత బెల్లం దొరికింది. మా రామంగాడు మాత్రం ఓ బెల్లం ముక్క లాగు జేబులో నింపోనిచ్చాడు. ★